


నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

శుక్రవారం 22 ఆగస్టు 2025 - పేజీలు 8


# పైసలు కొట్టారు...
# సదరం పట్టారు..!!






- పల్నాడులో అధికం..
- గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రులే కీ రోల్
- సర్టిఫికెట్ ధర రూ.30 వేలు
- గతంలో వైసీపి శ్రేణులు, అధికారులు
- సచివాలయాల సిబ్బంది ములాఖత్
- ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులకు అడిగినంత మామూళ్లు
- విచ్చలవిడిగా అక్రమ పింఛన్ల మంజూరు

**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు /గుంటూరు ప్రతినిధి**

సదరం సర్టిఫికెట్ అమ్మ బడును.. అక్కడా ఇక్కడా అని ఏముంది.. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల ఈ తంతును విచ్చలవిడిగా సాగించారు.. ముడుపులు తీసుకుని కొంత వైకల్యం ఉన్నా అసలు లేకపోయినా సదరం సర్టిఫికెట్లు మంజూరు చేశారు.. సదరం సర్టిఫికెట్ల మంజూరుకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రభుత్వాసుపత్రుల వైద్యులే కీలకం.. కొందరు దళారులు, సచివాలయ అధికారులు, సిబ్బంది ప్రభుత్వ నిబంధనల్లోని లొసుగులను ఆధారం చేసుకుని అనర్హులకు సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయించి జోరుగా విక్రయాలు సాగించారు.. డబ్బులు కొట్టు.. సదరం సర్టిఫికెట్ పట్టు అన్న విధంగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లో అనర్హులు సైతం సదరం సర్టిఫికెట్లు పెట్టుకుని ప్రతి నెలా రూ.6 వేలు పింఛను సొమ్ము పొందుతున్నారు..

**వేల మందికి అక్రమ పింఛన్లు**

ఉమ్మడి గుంటూరు జిల్లాలో వేల మంది దివ్యాంగ పింఛన్లు పొందారు. అయితే వీరిలో చాలా మంది కొంత గానీ ఎటువంటి అంగవైకల్యం లేకపోయినా దళారులను చివరికి **మిగతా 3వ పేజీలో**



## మహిళ దారుణ హత్య.. ఒంటిపై బంగారం చోరీ..

**వినుకొండ మేజర్ న్యూస్ :** మహిళ వంటిపై బంగారం కోసం దోపిడి దొంగలు దారుణానికి ఒడిగట్టారు. వినుకొండ పట్టణం కళ్యాణపురి కాలనీలో కిరాణా షాప్ నిర్వాహకురాలు ఆలపాటి పుష్ప (38) దారుణ హత్యకు గురయ్యారు. ఒంటిపై బంగారం కోసం దొంగలు కాపు కాసి గురువారం ఉదయం దొంగలు ఇంట్లోకి ప్రవేశించి పుష్పాన్ని హత్య చేసి ఒంటిపై బంగారాన్ని అపహరించుకు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.




International
DELHI PUBLIC SCHOOL
Narasaraopet
(Affiliated to CBSE, New Delhi - Aff. No. 130782)

Give your child the best foundation for a brighter future at International Delhi Public School, Narasaraopet!






Our Facilities
* STAFF FROM ALL OVER INDIA
* World-Class Curriculum
* 5* Facilities
* K-12 School with NCC
* Separate AC Hostel For Boys & Girls (3rd Grade to 9th)
* AC Campus
* AC Buses with GPS

Contact Us:
+91 95057 41777 / 42777
info@idpsnrt.com
www.idpsnrt.com
Scan QR for Admissions

## డాక్టర్ బాబుల్ రెడ్డి సంస్మరణ సభ

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**




**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు బుధవారం రాత్రి నరసరావుపేటలోని ఐఎంఏ హాల్లో జరిగిన డాక్టర్ బాబుల్ రెడ్డి సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబుల్ రెడ్డి వైద్యరంగంలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నరసరావుపేట ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) సభ్యులైన డాక్టర్లు విశేష ఆసక్తితో పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహాన్యాస రుద్రాభిషేకం



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో కొలువుదీరిన కాశి అన్నపూర్ణేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం మాస శివరాత్రి పుష్కరించుకొని మహన్యాస రుద్రాభిషేకం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు నుదురుపాటి హనుమంతరావు శర్మ, హరినాథ్ శర్మ పాల్గొని ఈద శ్రీనివాస్ రెడ్డి పద్మావతి దంపతులచే గణపతి పూజతో ప్రారంభించి శివలింగానికి పంచామృత అభిషేకాలు రుద్రాభిషేకాలు వివిధ రకాల పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏ గ్రామంలో అయితే ఈ మహన్యాస రుద్రాభిషేకం నిర్వహిస్తారు సకల అష్టసిద్ధులు పాడి పరిశ్రమ అభివృద్ధి చెందుతాయని వారన్నారు. అనంతరం విచ్చేసిన భక్తులకు ముత్తయిదులకు పసుపు కుంకాలు పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు.

## గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో హెచ్ఐవి /ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం విరమణ పై అవగాహనా కార్యక్రమము

**వినుకొండ మేజర్ న్యూస్:**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశముల మేరకు పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ, హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ వారి ఆధ్వర్యంలో హెచ్ఐవి/ఎయిడ్స్, మత్తు పదార్థాల వినియోగం విరమణ పై అవగాహన కార్యక్రమం వినుకొండ గంగినేని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఈ రోజు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపాల్ కిషోర్ గారు,మరియు ఐ సి టి సి కౌన్సిలర్ సురేశ్ గారు పాల్గొనటం జరిగింది. ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి హెచ్ఐవి/ఎయిడ్స్ గురించి అవగాహనా కలిగి ఉండాలని, ఆరోగ్యవంతమైన సమాజం కొరకు ప్రతి విద్యార్థి, ప్రతి ఒక్కరు డ్రగ్స్ వినియోగం కి దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం చట్ట రిత్య నేరమని తెలియజేసారు. ఐ సి టి సి కౌన్సిలర్ సురేశ్ గారు మాట్లాడుతూ మన చుట్టూ జరిగే సామాజిక విషయాల పట్ల అవగాహనా కలిగి ఉండాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం, హెచ్ఐవి పై పోరాటంలో యువత పాత్ర చాల ముఖ్యమని, యవ్వన దశలో ఉన్న యువత సరియైన లక్ష్యంతో తమ జీవితంలో విజయం సాధించాలని విద్యార్థిని, విద్యార్థులను కోరారు. హాండ్స్ అఫ్ కంపాషన్ టార్గెటెడ్ ఇంటర్వెన్షన్ ప్రాజెక్టు పిఎం ఉదయరాజు గారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారు 2 నెలల ఐఇసి ప్రోగ్రాం గురించి వివరించారు.

ఈ అవగాహన కార్యక్రమం లో ఏబిసి వ్యూహం గురించి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజములో అందరూ కలిసి జీవించాలి, మూడ నమ్మకాలు, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గురించి తెలియజేశారు . ప్రతి ఒక్కరు వారి హెచ్ఐవి స్థితిని తెలుసుకొని ఉండాలని పిలుపు నిచ్చారు.

మీకు తెలిసిన విషయాలు ఇతరులకు తెలియజేయటం, చర్చించటము ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అపోహలు మరియు అనుమానాలు నిర్మూలించవచ్చని చెప్పటం జరిగింది. ఔట్రీచ్వర్కర్స్ జయలక్ష్మి ,ఆశా మరియు పి ఇ స్ రమేశ్ ,విజయ ,రేహ్మాత ,అనుష ,జక్రయ్య పాల్గొనటం జరిగింది.

# రెవెన్యూ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**– కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి : ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల**



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో రెవెన సమస్యలు ఉంటే సంబంధిత అధికారులు దృష్టి సారించి వెంటనే పరిష్కరించాలని ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు సూచించారు. ప్రత్తిపాడు నియోజకవర్గం లోని ఐదు మండలాలు మరియు కార్పొరేషన్ పరిధిలోని మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు, మరియు రెవెన్యూ సిబ్బందితో ప్రత్తిపాడు నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలపై ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రెవెన్యూ సమీక్ష సమావేశం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బూర్ల రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో రైతాంగం మరియు ప్రజలు అధికారుల అవగాహన లోపం, మరియు అలసత్వంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అందుకు మొదటిసారిగా నియోజకవర్గ రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గతంలో మాజీ కలెక్టర్ పనిచేసిన అనుభవంతో ఏమైనా సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని వాటిని తద్వారా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. అదేవిధంగా అధికారులు సానుకూలంగా స్పందించాలని ఏమైనా సమస్య ఉత్పన్నమైనప్పుడు మండల రెవెన్యూ అధికారులు దృష్టికి, రెవెన్యూ డివిజన్ అధికారి దృష్టికి, పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యను సానుకూలంగా పరిష్కరించాలని సూచించారు. ఇంకా అలాగే సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి వారికి సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని, అవగాహన లోపంతో సమస్యలు సృష్టించవద్దని దానికి రైతాంగం మరియు ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆ ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలని తద్వారా ప్రభుత్వానికి మంచి పరిపాలన అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రాబోయే రోజుల్లో ఎవరైనా అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ తహసిల్దారులు, వీఆర్వోలు, సర్వేయర్లు మరియు రెవెన్యూ సిబ్బంది ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రాంగణ ఎంపికలో ఆర్.వి.ఆర్ & జె.సి. ప్రతిభ


**– 8 మంది విద్యార్థులకు రూ. 8.5 లక్షల ప్యాకేజీ**



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్ :** 2025-26 విద్యా సంవత్సర ప్రారంభంలోనే 8.5 లక్షల రూపాయల ప్యాకేజీతో కూడిన ప్రాంగణాల నియామకాలకు శ్రీకారం, గొప్ప శుభ పరిణామానికి సంకేతం అని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. హర్షం వ్యక్తం చేసారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఇటీవల ఈపామ్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు సాధించిన 2025-26 ఫైనల్ ఇయర్ బ్యాచ్ విద్యార్థులను గురువారం కళాశాల సిబ్బంది అభినందించారు. తమ కళాశాల విద్యార్థుల అద్భుతమైన సాంకేతిక ప్రతిభకు అందివస్తున్న ఈ అవకాశాలు, ఉత్తమ అధ్యకప బృందం అందిస్తున్న మెరుగైన విద్య, కళాశాల అందించిన శిక్షణా కార్యక్రమాల ఫలితానికి నిదర్శనమని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, ఈపామ్ కంపెనీ తమ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకంలో సి.ఎస్.ఈ భాగం నుండి గింజుపల్లి. వంశి, మొహమ్మద్ ఖాశీయా తెహసీన్, మువ్వా హిమశ్రీ, ముగ్గురు విద్యార్థులు, సి.ఎస్.ఎమ్ విభాగం నుండి కె. చేతన్ ఈశ్వర్, కె. త్రినాధ్, ఇద్దరు విద్యార్థులు, డేటా సైన్స్ విభాగం నుండి ఎమ్.డి. రఫీక్, యెన్. ధర్మ తేజ , పి. రిషిత 3 విద్యార్థులు, మొత్తం 8 మంది విద్యార్థులకు నాల్గవ సంవత్సర, 2 వ సెమిస్టర్ డిసెంబర్ నెల సమయం నుండే రూ. 27.5 వేల రూపాయల స్టైపెండ్ తో 6 నెలల పాటు ఇంటర్న్‌షిప్ అందించడం జరుగుతున్నదని, అనంతరం 8.5 లక్షల రూపాయల అధిక ప్యాజేజీతో ఉద్యోగాల్లోకి చేరుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్. వి. శ్రీనివాసరావు, వివిధ శాఖల విభాగాధిపతులు, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారులు సి. హెచ్. శ్రీనివాసరావు, డా. కె. సురేష్ బాబు తదితరులు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## రూ. 1.25 కోట్లతో అభివృద్ధి పనులుకు శంకుస్థాపన



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**
నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు గురువారం పట్టణంలో సుడిగాలి పర్యటన నిర్వహించి, పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు, పరిశీలనలు చేశారు. రూ. 1.25 కోట్ల వ్యయంతో నిర్మించిన కల్వర్టులు, సైడ్ కాలవలు, డ్రైనేజీ వ్యవస్థలు, పైప్‌లైన్ లీకేజీల సమస్యల పరిష్కారం వంటి పనులను ఆయన ప్రారంభించారు. అలాగే, కొన్నిచోట్ల కొత్త అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రారంభించిన పరిశీలించిన పనుల వివరాలు 31వ వార్డులో కరెంట్ ఆఫీసు సమీపంలో సింధు స్కూల్ వద్ద రూ. 33 లక్షలతో నిర్మించిన ఆర్సీసీ కల్వర్టును ఎమ్మెల్యే ప్రారంభించారు. స్థానికుల రాకపోకల సౌకర్యార్థం నరసరావుపేట మున్సిపాలిటీ ఈ కల్వర్టును నిర్మించింది కె ఎస్ ఆర్ కళ్యాణ మండపం ఎదురుగా దొడ్ల డైరీ సమీపంలో నిర్మించిన డ్రైనేజీ పనులను ఆయన ప్రారంభించారు. మిట్ట బజార్ ఎదురుగా డ్రైనేజీ లీకేజీ పరిశీలన చేశారు డ్రైనేజీ లీకేజీ సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు శిశు మందిరం పక్కన రోడ్డు, కాలువల శంకుస్థాపన చేశారు. ఈ ప్రాంతంలో రోడ్డు, కాలువల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు శివ సంజీవయ్య కాలనీలో సమాధుల తోట పరిశీలన చేశారు. ఈ ప్రాంతంలో సమాధుల తోట అభివృద్ధి పనులను పరిశీలించారు. బరంపేట బ్రహ్మానందరెడ్డి హై స్కూల్‌లో పుస్తకాల పంపిణీ చేశారు. విద్యార్థుల కోసం పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు.

## ఈశ్వర్ కాలేజ్ లో ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం వేడుకలు

**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :**
స్థానిక కేసానుపల్లి లోని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నందు అద్వర్యం లో ప్రపంచ పారిశ్రామికవేత్తల దినోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగిందని ఈ సందర్భంగా విద్యార్థులకు ను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నాగమల్లేశ్వర రావు తెలియచేశారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్రీ షేక్ . కరీమ్ మొహిద్దీన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ యువతలో ధైర్యం సృజనాత్మకత ఆవిష్కరణా శక్తి ఉన్నంత వరకూ విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగవచ్చు అని, ప్రపంచవ్యాప్తంగా వ్యాపార రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్నందున విద్యార్థులు ఆధునిక సాంకేతికతను వినియోగించి కొత్త అవకాశాలను సృష్టించుకోవాలి అని విద్యార్థులకు తెలియజేశారు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షేక్ నజీమా మాట్లాడుతూ మహిళలు కూడా నేటి సమాజంలో పారిశ్రామికవేత్తలుగా ముందుకు వస్తున్నందుకు గర్వంగా ఉంది. విద్యార్థినులు ఈ దారిలో మరింత ప్రోత్సాహం పొందాలి అని విద్యార్థులకు సూచించారు కార్యక్రమంలో గెలుపొందిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం వారు ప్రిన్సిపాల్ మెడల్‌తో సత్కరించారు విభాగాధిపతులు ఆధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది విధ్యార్థులు పాల్గొన్నారు.



# ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త పై ఎంఓయు ఒప్పందం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** మెప్మా ప్రధాన కార్యాలయంలో. గురువారం "ఒక కుటుంబం ఒక వ్యాపారవేత్త" కార్యక్రమానికి అవగాహన కుదిరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష సాధనలో భాగంగా ఈ కార్యక్రమంలో జరుగుతుంది. రాష్ట్ర మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ ఆదేశాలు మేరకు ప్రముఖ సంస్థలు ఇనిస్ట్యూషన్స్ , కార్పోరేటర్ తో అవగాహన ఒప్పందాలు చేసుకున్నాయి. ఎన్.తేజ్ భరత్, వాసవ్య మహిళా మండలి, రికనెక్ట్ రిచ్ నిపుణ, అండ్, చాయ్, రస్తా ఎంఓయు చేశారు. ఈ ఎం ఓ యూ ముఖ్య ప్రధాన ఉద్దేశం, మహిళా స్వయం సహాయక సంఘాల గ్రూపులకు స్థిరమైన జీవనోపాధి తో పాటు నైపుణ్యాభివృద్ధి మహిళా పారిశ్రామికవేత్తలకు ఔత్సాహక ప్రోత్సాహం అవకాశం కల్పించడానికి దోహదపడుతుందన్నారు. దీంతో పాటు నైపుణ్య అభివృద్ధి, సామర్థ్యం నిర్మాణం వృత్తిపరమైన శిక్షణ సభ్యులక, యూత్ లకు అందించటం జరుగుతుంది. ఎంటర్ప్రైజెస్ ప్రమోషన్స్ ఆహార ప్రాసెసింగ్ సర్వీసులు గ్రీన్ ఎకానమీ హెూం బెస్ట్ యూనిట్స్ వంటి రంగాల్లో సూక్ష్మ , చిన్న స్థాయి వ్యాపారాలు ఏర్పాటు చేస్తారు.



ప్రసిద్ధ సర్వీస్ ప్లాట్ ఫామ్ లు ఇండస్ట్రీ అసోసియేషన్ కంపెనీలతో భాగస్వామ్యం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. స్వయం సహాయక ఉత్పత్తులను సేవలను ఈ కామర్స్ , డిజిటల్ ఫ్లాట్ ఫామ్స్ ద్వారా ప్రోత్సహిస్తారు.ఆధునిక సాంకేతికత డిజిటల్ పరిష్కారాలను స్వీకరించటం ద్వారా సమర్థవంతంగా సాంకేతికతను పెంచుతారు , జిల్లాలోని ప్రాజెక్ట్ డైరెక్టర్స్ డిపిఎంయు లో ఉన్న మెప్మా సిబ్బంది టెక్నికల్ ఎక్స్పర్ట్ , సిటీ మిషన్ మేనేజర్స్ , కమ్యూనిటీ ఆర్గనైజర్స్ లు ఆధారత కార్యకలాపాలని పూర్తిస్థాయిలో అమలు చేస్తారు , నగరపాలక సంస్థ సమన్వయ సమావేశాలు నిర్వహించి సంబంధిత రంగాలలో ఆసక్తి ఉన్న ఎస్ హెచ్ జి లను గుర్తిస్తారు, సామర్థ్య నిర్మాణం ఆర్థిక లింకేజీలు దశలవారుగా అమలు చేస్తారు దీని వలన ఎస్ హెచ్ జి ఎస్ వ్యాపారులు బలోపేతం తో పాటు స్థిరమైన ఆదాయం పొందటం మహిళా స్వయం సహాయక సంఘాలు కుటుంబాల ఆర్థిక ఆదాయం పెరిగి గ్రామీణ స్థాయిలో సామాజిక ఆర్థిక శక్తివంతం కావడం ఉత్పతులు రాష్ట్ర స్థాయిలో వ్యాపార అభివృద్ధి పరచటం ది ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని జంతర్ మంతర్ వద్ద దీక్ష

**నరసరావుపేట మేజర్ న్యూస్:** భారత జాతీయ దళిత క్రైస్తవ ఫోరమ్ ఆధ్వర్యంలో దేశ రాజధాని అయిన న్యూఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద దీక్ష చేపట్టడం జరిగింది. ఉదయం 10:00 గం నుంచి 1:00 వరకు జరిగిన దీక్షలో వ్యవస్థాపక అధ్యక్షులు అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కచ్చితంగా ఇవ్వాలి అని, అనేకమారులు ఢిల్లీ పెద్దలకి తెలియజేసిన, అప్పటికే కొన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి పంపించినా , క్రైస్తవులను పట్టించుకోకుండా చోద్యం చూస్తూ క్రైస్తవుల పట్ల బిజెపి ప్రభుత్వం మొండి వైఖరిగా వ్యవహరిస్తుంది అని ఖండిస్తూ ఉన్నాము అన్నారు, ఇక్కడ ప్రారంభమైన ఈ దీక్ష స్థలము నుంచి కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ రానున్న సెషన్స్ లో క్రైస్తవుల పట్ల సానుకూల వైఖరి ప్రకటించకపోతే ఎంపీలను బిజెపి నాయకులను వారి వారి గ్రామాల్లో తిరగనీయకుండా అడ్డుకుంటామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాము అప్పటికే అనేకమంది జాతీయ నాయకులను కలిసి మా డిమాండ్స్ ఏమైతే ఉన్నాయో దళిత క్రైస్తవులకు కచ్చితంగా ఎస్సీ హెూదా కల్పించాలి, భారత రాజ్యాంగానికి భద్రత కల్పించాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టానికి భద్రత కల్పించాలి, ఆర్డిటి, ఎఫ్ సి ఆర్ ఏ పర్మిషన్లు త్వరగా అనుమతులు ఇవ్వాలని అట్లూరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏపీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు



మరియు భారత జాతీయ దళిత క్రయస్తవ గౌరవ అధ్యక్షులు కోలా ప్రసాద్ గారు మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ,మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ తెలంగాణ సీనియర్ నాయకులు జబల్పూర్ క్రైస్తవ ఉద్యమ నాయకురాలు రోజమ్మ, నూజివీడు ఆంధ్ర ప్రదేశ్ మహిళా నాయకురాలు క్రిస్టియనమ్మ వీరందరూ మాట్లాడుతూ క్రైస్తవ మనోభావాలు దెబ్బ తినే విధంగా క్రైస్తవ హక్కుల కోసమై క్రైస్తవ మధ్య మతాల మధ్య ప్రాంతాల మధ్య శిక్ష పెడుతూ రాజకీయాలు కొంతమంది కుయుక్తి నాయకులకు ఖబర్దార్ అంటూ హెచ్చరించారు క్రైస్తవ నాయకులు, ప్రజానాయకుడు అందరు ఏకమై ఉవ్వెత్తు ఉద్యమానికి పిలుపునిచ్చి ఐక్యమత్యాన్ని చాటాలని దళితులని సమన్వయపరిచి ఉవ్వెత్తు ఉద్యమానికి పిలుపునిస్తున్నారు జంతర్ మంతర్ వద్ద జరిగిన ఈ దీక్షలో తీర్మానం చేసి ఎంతమంది జంతర్ మంతర్ వద్ద ప్రారంభించి దళితుల కోసం దళిత క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని ముఖ్య ఉద్దేశంతో అందరం కలిసి ఉద్యమానికి నాంది పలుకుతున్నామని హెచ్చరించటం జరుగుతుంది. కార్యక్రమంలో ఇదేరా నాయకుడు ఎంతో మంది పాల్గొని మరియు పల్నాడు జిల్లా అధ్యక్షుడు నాని నరసరావుపేట నాయకులు బక్క బాబురావు, సీనియర్ నాయకులు కిషోర్, పంగులూరి దాసు, సీనియర్ మాల మహానాడు నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు కాపు సోదరులు మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం జిల్లాకు సర్దార్ గౌతు లచ్చన్న జిల్లాగా నామకరణం చేయాలి : కందుల వేణు వర్ధన్

**తెనాలి, మేజర్ న్యూస్ :** శ్రీకాకుళం జిల్లాకు సర్దార్ గౌతు లచ్చన్న జిల్లాగా నామకరణం చేయాలి అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, కందుల వేణు వర్ధన్ అన్నారు గురువారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 40 సంవత్సరాలు పాటు రాజకీయాలు చురుకైన పాత్ర పోషించి బీసీల సంక్షేమం కోసం సర్దార్ గౌతు లచ్చన్న అహర్నిశలు కృషి చేశారు తన 17 ఏండ్ల వయసులో స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న యువకిశోరం 33 ఏండ్ల వయసులో 1942 క్విట్ ఇండియా ఉద్యమానికి దక్షిణ భారతదేశం నుండి నాయకత్వం వహించిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న విదేశీ వస్తు బహిష్కరణ శాసనోల్లంఘన ఉద్యమాల వంటి అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలచే సర్దార్ బిరుదుతో పిలిపించుకున్న మొట్టమొదటి స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న ఆ రోజుల్లో జై ఆంధ్ర ఉద్యమం చేపట్టి పరిపాలనా సౌలభ్యం కోసం చిన్న చిన్న రాష్ట్రాలుగా విడిపోవడం తప్పు కాదు అని పోరాడిన ఉద్యమాల నిప్పు కణిక సర్దార్ గౌతు లచ్చన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక్క జిల్లాకి సర్దార్ గౌతు లచ్చన్న పేరు పెట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీలు అందరినీ గౌరవించినట్లు అవుతుందని కందుల వేణు వర్ధన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కీ విజ్ఞప్తి చేశారు.



## లేబర్ కమిషనర్‌ను కలిసిన టిఎన్‌టియుసి నేతలు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరులోని లేబర్ ఆఫీసులో ఇటీవల జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆషారాణి ని గురువారం టి ఎన్ టి యు సి నేతలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు అభినందనలు తెలిపారు అనంతరం వారితో జూట్ మిల్లు , ఇతర కార్మిక సమస్యలపై చర్చించి పలు సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ వారు జ్యూట్ మిల్ కార్మికుల సమస్య సామరస్యంగా పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడున్న సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఎన్ టి యు సిరాష్ట్ర గౌరవ అధ్యక్షులు గుంటుపల్లి శేషగిరిరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు నారా జోషి, రాష్ట్ర కార్యదర్శి ఎడ్ల నిరీక్షణ రావు గుంటూరు నగర టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి రావినూతల ప్రభుదాస్ ఆటో యూనియన్ లీడర్ కారుమూరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## పైసలు కొట్టారు.. సదరం పట్టారు..!

(మొదటి పేజీ తరువాయి)

సచివాలయ అధికారులు, సిబ్బందిని ఉపయోగించుకుని శాశ్వత సదరం సర్టిఫికెట్లు అక్రమమార్గంలో సంపాదించుకుని యథేచ్ఛగా ప్రతినెలా రూ.6 వేల చొప్పున పింఛను పొందుతున్నారు. ప్రభుత్వం అందిస్తున్న చేనేత, కల్లుగీత, మత్స్యకార, దీర్ఘకాలికరోగ (హెచ్ఐవీ), చర్మకార, డప్పు కళాకారులు, వృద్ధాప్య పింఛన్లకు పక్కాగా వయసు నిర్దేశించాయి. ఈ పింఛన్లు సక్రమంగా సాగుతున్నా ఒక్క వికలాంగ పింఛన్లు మాత్రమే వయసుతో సంబంధం లేకుండా సదరం సర్టిఫికెట్ కలిగి ఉంటే పింఛను వచ్చేస్తోంది. దీంతో అక్రమార్కుల చూపు దీనిపై పడింది. ఒకప్పుడు జిల్లా ముఖ్య కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే వైద్య పరీక్షలు నిర్వహించి సదరం సర్టిఫికెట్లు మంజూరు చేసేవారు. కొన్నేళ్లుగా ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ల మంజూరుకు ఆసుపత్రులను కేటాయించింది. ఆయా ఆసుపత్రుల్లోనే సదరం సర్టిఫికెట్లను తీసుకోవాల్సి ఉంటుంది.

**దళారీలకు వరంగా ప్రభుత్వ నిర్ణయం..**

పల్నాడు, గుంటూరు జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వం నిర్దేశించిన ఏ ప్రభుత్వ ఆసుపత్రి నుంచైనా సదరం సర్టిఫికెట్లు పొందవచ్చు. ఇదే దళారులకు వరంగా మారింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులో ఏదో ఒక ఆసుపత్రి నుంచి దళారీలు సదరం సర్టిఫికెట్ తీసుకొస్తున్నారు. వైద్యుల పరీక్షల్లో శారీరక మానసిక దివ్యాంగత్వం 40 శాతం కంటే మించి ఉంటే శాశ్వత సదరం సర్టిఫికెట్ మంజూరు చేస్తారు. ఏదో ఒక ఆసుపత్రిలో సర్టిఫికెట్ కొనుగోలు చేసి అర్హత లేకపోయినా పింఛను వచ్చేలా చేశారు.

**ఒక్కో గ్రామంలో 30 మంది..!**

ఒక్కో గ్రామంలో 20 నుంచి 30 మంది వరకు సదరం సర్టిఫికెట్ల ద్వారా పింఛను పొందారని సమాచారం. జిల్లాలోని ఒక్కో నియోజకవర్గం నుంచి వేల మందికి పైగా దివ్యాంగ పింఛన్లు పొందగా వీరిలో 20 నుండి 30 శాతం పైగా ఎటువంటి శారీరక మానసిక లోపం లేకపోవడం, ప్రభుత్వం నిర్దేశించిన అంగవైకల్యం లేకపోయినా అనర్హులు పింఛన్లు పొందుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.

**కొరవడిన క్షేత్రస్థాయి పరిశీలన.**

జిల్లాలోని పట్టణాల నుంచి గ్రామాల వరకు శాశ్వత సదరం సర్టిఫికెట్లు పొందిన వారు సచివాలయాలకు వెళ్లి వికలాంగ పింఛనుకు ఆన్‌లైన్ చేయించుకొంటున్నారు. సచివాలయాల సిబ్బంది వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్ చేయడం వారి విధి. అయితే ఇవి ఆన్‌లైన్ చేసిన తరువాత కార్పొరేషన్, మునిసిపాలిటీ, మండల పరిషత్ లలో ముఖ్య అధికారులు లాగిన్‌లో వాటిని పరిశీలించిన చేసిన తరువాతే పింఛను మంజూరవుతుంది. అయితే అధికార యంత్రాంగం ఎటువంటి దర్యాప్తు చేయకుండానే లాగిన్‌లో వచ్చిన వాటిని ఓకే చేసేయడంతో అనర్హులకు సైతం దివ్యాంగ పింఛన్లు మంజూరయ్యాయి.

**సదరం సర్టిఫికెట్ రూ.30 వేలు..**

పిడుగురాళ్ల కు చెందిన అతను దివ్యాంగుడు కాదు.. అయినా ప్రస్తుతం ప్రతినెలా రూ.6 వేలు దివ్యాంగ పింఛను పొందుతున్నాడు.. అతని సదరం సర్టిఫికెట్ ఎలా వచ్చిందోనని తీగలాగితే డొంక కదిలింది.. నా ఒక్కడికే కాదు.. నీకు కావాలాన్న సదరం సర్టిఫికెట్ ఇప్పిస్తాడని సచివాలయానికి చెందిన ఒక అధికారి, ఇద్దరు సిబ్బంది పేర్లు చెప్పాడు. అయితే సదరం సర్టిఫికెట్ విలువ రూ.30 వేలు.. ఇదెలా సాధ్యం అని ఆరాతీస్తే అసలు విషయం బయట పడింది. ఆ దళారీ పక్క జిల్లా గుంటూరులోని జి.జి.హెచ్, తెనాలి ప్రభుత్వాసుపత్రుల్లో వైద్యులకు మామూళ్లు అందించి శాశ్వత సదరం సర్టిఫికెట్లు మంజూరు చేయిస్తున్నాడు. ఎటువంటి లోపం లేకపోయినా..

**వైసీపీ హయాంలో అధికారులపై ఒత్తిడి.**

గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు వైసీపి నాయకులు, అధికారులపై ఒత్తిడి తెచ్చి పింఛన్లు మంజూరు చేయిచ్చారని కొందరు అధికారులు వాపోతున్నారు. పల్నాడు జిల్లాలో ఎక్కువ పింఛన్లు అక్రమంగా మంజూరు కాగా వాటికి బీజం మాత్రం పక్క జిల్లా గుంటూరు జిజిహెచ్, తెనాలి తదితర ప్రభుత్వ వైద్య శాలల్లో శాశ్వత సదరం సర్టిఫికెట్లు మంజూరు చేశారని "నేటిదినపత్రిక సూర్య" దృష్టికి వచ్చింది. అక్రమ మార్గంలో సర్టిఫికెట్లు తెచ్చి ప్రభుత్వ వైద్యులు అనర్హులకు పింఛన్లు మంజూరు చేయించారని విశ్వసనీయ సమాచారం.

# పూర్వ విద్యార్థి సహకారంతో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

**– ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే**

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం పట్టణంలోని బరంపేట బ్రహ్మానందరెడ్డి మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ తాసిల్దార్, స్కూల్ పూర్వ విద్యార్థి కత్తుల రాజనర్సింహారావు పుట్టినరోజు సందర్భంగా వారి కుమారుడు వంశీకృష్ణ (లండన్) ఆర్థిక సహకారంతో స్కూల్‌లోని సుమారు 500 మంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 (పబ్లిక్–ప్రైవేట్–పీపుల్–పార్టనర్‌షిప్) పథకం ద్వారా పాఠశాలల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ముందుకు వస్తున్నారని తెలిపారు. గత వారం రోజుల క్రితం పట్టణంలోని ఓరియంటల్ హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు సుమారు 12 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. అలాగే క్రిస్టియన్ పాలెంలోని ప్రభుత్వ హైస్కూల్ కోసం మున్సిపాలిటీ నాలుగు ఎకరాల క్రీడా ప్రాంగణ భూమిని కేటాయించినట్లు తెలిపారు. ఈ క్రీడా ప్రాంగణాన్ని పి 4 పథకం ద్వారా అభివృద్ధి చేయడానికి మార్గదర్శకుల కోసం చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పర్యావరణానికి పరిణమిస్తున్న ప్లాస్టిక్

**– స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు**

**అమరావతి మేజర్ న్యూస్ :** పర్యావరణానికి పెనుముప్పుగా పరిణమిస్తున్న ప్లాస్టిక్ పై ప్రతివారు అవగాహన కలిగి ఉండాలని స్టేట్ ఆడిట్ డిపార్ట్మెంట్ డిప్యూటీ డైరెక్టర్ కొర్లకుంట వెంకట సుబ్బారావు అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని జన చైతన్య సమితి నైపుణ్యాభివృద్ధి మహిళ ఉచిత శిక్షణ కేంద్రంలో గురువారం జన చైతన్య సమితి కుట్టించిన గుడ్డ సంచులను సుబ్బారావు ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈసందర్భంగా వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల ప్రమాదం ఉందని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు జనచైతన్య సమితి స్వచ్ఛంద సంస్థ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. భావితరాల బంగారు భవిష్యత్తు కొరకు ఆరోగ్యకర సమాజాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని కోరారు. జన చైతన్య సమితి కార్యదర్శి తుళ్లూరి సాంబశివరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ సంచుల వినియోగానికి దూరంగా ఉండాలని పర్యావరణ అనుకూల ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ నివారణ కోసం క్లాత్ బ్యాగులను కుట్టించి ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జన చైతన్య సమితి కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,ప్రతినిధులు బెజ్జం నాగేశ్వరరావు, వంశి,శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



# ఉత్తమ సేవా అవార్డు అందుకున్న మానుకొండ జాహ్నవి

**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

సమాజంలో పలు ఇబ్బందులకు గురవుతున్న ఎంతో మంది నిస్సహాయకులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతున్నటువంటి నరసరావుపేట నియోజకవర్గంలోని నలుగురు మహిళలకు విశ్వజనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ సేవా పురస్కార అవార్డులను అంద జేసి అభినందించారు. తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్ నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా విశ్వజ నని ఫౌండేషన్ అధ్యక్షులు బొగ్గరపు బ్రహ్మానం దం మరియు పలువురు సినీ ప్రముఖులు నరసరావుపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మాను కొండ జాహ్నవి, రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పూనూరి కృష్ణకుమారి స్పందన ఫౌండేషన్ అధినేత దావులూరి జ్యోతి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్ శిరీష రాణిలకు ఉత్తమ సేవా పురస్కార అవార్డులను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





# స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం విజయోత్సవ సభను జయప్రదం చేయండి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీన అమలు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అలాగే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ నెల 23వ తేదీ శనివారం సాయంత్రం సత్తెనపల్లి మార్కెట్ యార్డ్ లో విజయోత్సవ సభ జరుగుతుందని రాష్ట్ర పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ భీమనేని వందనాదేవి తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రజావేదికలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సంబంధిత మంత్రి వర్యులు హాజరవుతారు కావున నియోజకవర్గ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షులు తోట అంబిక, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు మన్నవ శారద దేవి, గొర్రెపాటి సుశీల, కొఠారు శ్రావణి పాల్గొన్నారు.




# గణేష్ మండపాలు ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

**– ఎస్ ఐ మధు పవన్**

**పెదనందిపాడు మేజర్ న్యూస్ :** ప్రజలు వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గ్రామంలో వినాయక విగ్రహాలు పెట్టి మండపాలు ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు తప్పనిసరి అని పెదనందిపాడు ఎస్ ఐ మధు పవన్ అన్నారు. గురువారం విలేకరుల సమావేశం లో ఎస్ ఐ మధుపవన్ మాట్లాడుతూ పండుగ శాంతియుతంగా అందరి సహకారంతో జరగాలని అన్నారు. గణేష్ మండపాలు ఏర్పాటు చేసుకునేవారు ముందుగా పోలీస్ శాఖ, రెవిన్యూ శాఖ, విద్యుత్ శాఖ అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. మండపాలలో యంత్రాలను డీజే సౌండ్ సిస్టం రాత్రి పది గంటల తరువాత వినియోగించరాదని, ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని, మద్యం సేవించి పండుగల్లో పాల్గొన్నరాదని, ఆశాంతి కలిగించే నినాదాలు పాటలు ప్రవర్తన పూర్తిగా నిషేధం అని, నిమజ్జనం సమయంలో క్రమశిక్షణ పాటించి పోలీసులు సూచించిన మార్గాలని ఉపయోగించాలని, మండపాల నిర్వాహకులు సీసీ కెమెరాను ఫైర్ ఎస్టింగువిషర్లు వంటి భద్రత చర్యలు చేపట్టాలని, ఏమైనా అనుమానస్పదంగా మండపంలో వ్యక్తులు వస్తువులు గమనించిన వెంట పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వినాయక విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు మండపం కమిటీ మెంబర్స్ పోలీస్ వారి పరిమిషన్ కొరకు పోలీస్ యాప్‌లో నమోదు చేసుకున్నట్లయితే సరైన పత్రాలు ఉన్నట్లయితే అందులోనే పర్మిషన్ కూడా జారీ చేయడం జరుగుతుందని, వినాయక మండపాలు ఏర్పాటు చేసిన వారు రాత్రి సమయంలో అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండవలెనని, వినాయక మండపాలు ఏర్పాట్లు బలవంతపు చందాలు వసూలు చేయరాదని, అట్లు ఎవరైనా చేసిన యెడల పోలీస్ వారికి 112 కి చేసి తెలియపరచాలని, వినాయక విగ్రహం ఊరేగింపు సమయంలో గానీ మండపాల వద్ద గాని బాణసంచా పేల్చడం చేయరాదని, ప్రజలందరూ పోలీసులు ఇచ్చే ఈ సూచనలు పాటించి గణేష్ పండుగను శాంతియుతంగా భక్తి పర్వంతో నిర్వహించుకోవాలని మండల ప్రజలకు తెలియజేసారు.




# అంగన్వాడిలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** అంగన్వాడిలకు వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం సత్తెనపల్లి తహాశీల్దార్ చక్రవర్తికి యూనియన్ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014 నుండి మన రాష్ట్ర లో 2019 నుండి వేతనాలు పెంచలేదని, ఈ కాలంలో పని భారం బాగా పెరిగిందని 42 రోజుల అంగన్వాడీల చారిత్రాత్మక సమ్మె సందర్భంగా 2024 జులైలో వేతనాలు పెంచుతామని మినిట్ ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా పెంచలేదని ఇది చాలా అన్యాయం అని, అంగన్వాడి సెంటర్ల నిర్వహణకు ఇచ్చిన ఫోన్ లు పని చేయడం లేదని పోషణ ట్రాకర్, బాల సంజీవిని వంటి యాపులకు ఫోన్లు సపోర్ట్ చేయటం లేదని ఫోటో క్యాప్చర్,ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారానే లబ్ధిదారులకు సరుకులు ఇవ్వాలని నిబంధన పనిచేయని ఫోన్లు వల్ల చాలా సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే అంగన్వాడీలకి 5జి ఫోన్లు ఇవ్వాలని, గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేసి కొత్త జీవో ఇవ్వాలని, యూనియన్ నాయకులను చర్చలకు పిలిచి అంగన్వాడీ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ సత్తెనపల్లి ప్రాజెక్ట్ అధ్యక్ష ,కార్యదర్శులు సుజాత, అహల్య, నాయకులు అంజనీ దేవి, చాముండేశ్వరి, అమల, గౌరీ, తదితరులు పాల్గొన్నారు.



# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గజ్జల




**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**

మండలంలోని కందుల వారి పాలెం గ్రామంలో నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు వెళ్లి చంద్రబాబు నాయుడు హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం వలన ప్రతి ఇంటికి జరిగిన నష్టాన్ని వివరించరు. ఈ కార్యక్రమంలో జిల్లా నియోజకవర్గ మండల గ్రామ వార్డు పార్టీ అనుబంధ విభాగాల బాధ్యులు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులకు రైయిన్ కోట్స్ పంపిణీ

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్:**

గుంటూరు కిరాణా మర్చంట్ అసోసియేషన్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ వారి సహాయ సహకారములతో ఈస్ట్ డిఎస్పి షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో గుంటూరు ఈస్ట్ ట్రాఫిక్ పోలీసులకు రైన్ కోట్స్ పంపిణీ చేశారు. వర్షాభావ పరిస్థితులు కారణంగా ఈస్ట్ ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్ రెయిన్ కోటులను పంపిణీ చేయడం జరిగింది. అందుకు గుంటూరు కిరాణా మర్చంట్ అసోసియేషన్, గోల్డ్ మర్చంట్ అసోసియేషన్ వారికి పోలీసు వారు కృతజ్ఞతలు తెలిపినారు.



# ప్రభుత్వం స్పందించి వెంటనే రైతులను ఆదుకోవాలి

**పెదకాకాని మేజర్ న్యూస్ :** అకాల వర్షాలతో వేల ఎకరాలు ముంపుకు గురై రైతులు తీవ్ర నష్టానికి గురైతే ప్రభుత్వం ఆదుకోవాలని ప్రతిపక్ష హెూదాలో ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం ఎంతవరకు సబబు అని పెదకాకాని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి ప్రశ్నించారు గురువారం పెదకాకానిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెదకాకాని మండల పరిధిలో సుమారు 12 వేల ఎకరాలు ముంపుకు గురై రైతులు తీవ్రంగా నష్టపోయారని ఇది కేవలం అమరావతి రాజధాని కాపాడుకోవడానికి కొండవీటి వాగు తో పాటు మరికొన్ని వాగుల నీళ్లను పెద్దకాకాని వైపు మళ్లించడం వల్లనే పంట పొలాలు ముంపుకు గురికావడం జరిగిందని మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు రాజధాని మీదగా ప్రవహించే వాగుల నీళ్లను ఖాజా టోల్గేటు వైపు మళ్లించడం వలన నంబూరు వైపు వచ్చిన వరద నీరు నంబూరు గ్రామాన్ని ముంచెత్తి నంబూరు పొలాలను గొల్లమూడి గ్రామాలను పంట పొలాలను ఉప్పలపాడు తక్కెళ్ళపాడు దేవరాయ బోట్లపాలెం వెంకటకృష్ణాపురం గ్రామాల పంట పొలాలను పూర్తిగా ముంపుకు గురయ్యాయని పేర్కొన్నారు వేల ఎకరాలు నీట మునిగి రైతులకు తీరని నష్టం కలిగితే ప్రభుత్వం రైతుల వైపు కన్నెత్తి చూడలేదని రైతుల నష్టాన్ని అంచనా వేయడానికి కూడా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించలేదని పేర్కొన్నారు ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించిన శాస్త్రవేత్తలు సైతం ఇప్పటివరకు రైతులు సాగుచేసిన పంట నీటి పాలు అవటం జరిగిందని మరల తిరిగి రెండో పంటగా మినుము లేక మొక్కజొన్న వేసుకోవాల్సిందేనని తిరిగి వరిసాగు చేయడానికి సమయం సరిపోదని పేర్కొన్నారని తెలిపారు.



గత సంవత్సరం గుంటూరు ఛానల్ కు ఏర్పడిన గండ్లు సరిగ్గా మరమ్మత్తులు చెయ్యకపోవడం వలన నీటి ప్రవాహానికి అడ్డంగా ఉన్న తూటికాడను తొలగించక పోవడం వలన పెను ప్రమాదం సంభవించి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన పేర్కొన్నారు నష్టపోయిన రైతులకు సంఘీభావం తెలిపి వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవిస్తే స్పందించకపోగా తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఇది సరికాదని ఆయన పేర్కొన్నారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ పై పెదకాకాని పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదును వెంటనే వాపసు తీసుకోవాలని ఆయన సూచించారు ప్రభుత్వ స్పందించి రైతులకు వెంటనే నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులకు న్యాయం జరిగే వరకూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని కేసులకు భయపడేది లేదని మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు గుంటూరు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు తాడిపోయిన వేణుగోపాల్ మాట్లాడుతూ అధికార పార్టీకి రాజధాని పైన ఉన్నంత ప్రేమ రైతులపై లేదని రైతులను చిన్నచూపు చూడటం సరికాదని పేర్కొన్నారు గతంలో ఎన్నడు చూడని విధంగా పెదకాకాని మండలాన్ని వరదలు ముంచెత్తడం చూస్తుంటే ఇది ఒక పథకం ప్రకారం రాజధాని నీళ్లు పెదకాకాని వైపు మళ్లించడం జరిగినట్టుగా అనిపిస్తుందని పేర్కొన్నారు నంబూరు గ్రామంలో వరదల కారణంగా ఓ చిన్నారి ప్రాణాలు కూడా పోవడం జరిగిందని గతంలో ఎన్నడు లేని విధంగా నంబూరు గ్రామం పూర్తిగా ముంపుకు గురైందని ముందు ముందు ఇలాంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు మండల రైతు సంఘం అధ్యక్షులు ఆరుదల బ్రహ్మం మాట్లాడుతూ తుఫాన్లు వచ్చి రెండు మూడు రోజులపాటు భారీ వర్షాలు కురిసినప్పటికీ పెదకాకాని మండలంలో ఇంత భారీ నష్టం జరగలేదని ఇది కేవలం రాజధాని వైపు నుండి నీళ్లను మళ్లించడం వల్లనే ఇంత నష్టం జరిగిందని పేర్కొన్నారు సమావేశంలో సుంకర కృష్ణారెడ్డి ఆలపాటి రాఘవ పఠాన్ మస్తాన్ ఖాన్ కూచిపూడి చంద్రశేఖర్ భాను కిరణ్ అరుణ్ కుమార్ మధుసూదన్ రావు అలా శ్రీనివాసరావు దంతాల శ్రీనివాసరావు పెండెం విజయబాబు ఎడ్లపల్లి రమేష్ సుంకర నర్సిరెడ్డి వేల్పుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని నిరసన



**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కు చెందిన అంగన్ వాడీ వర్కర్లు, హెల్పర్లు గురువారం సాయంత్రం పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో నిరసన తెలియజేసి మానవహారం నిలబడి నిరసన తెలిపారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా జరిగిన ఈ కార్యక్రమం లో పాల్గొన్న అంగన్వాడి వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు శివ పార్వతి , కార్యదర్శి ధనలక్ష్మి,మాట్లాడుతూ, అంగన్వాడీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్ల నుండి జీతాల పెంచాలని కోరారు. అంగన్వాడీలకు తల్లికి వందనం, వీడో పెన్షన్, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్ లుగా మారుస్తూ జీవో ఇవ్వాలన్నారు. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలన్నారు. గ్రాట్యూటీ, మట్టి ఖర్చుల జి.ఓ. మార్పు చేసి అమలు చేయాలని కోరారు. టి.ఎ.,డి.ఎ. బిల్లుల జీవో ని అమలు చేయాలని అన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ ను రద్దు చేస్తూ జీవో ఇవ్వాలని, యూనియన్ నాయకులతో చర్చలు జరపాలని, సెంటర్ నిర్వహణకు ట్యాబులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాజిక పెన్షన్ బాధ్యత నుండి అంగన్వాడీలను మినహాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. హెల్పర్లకు వర్కర్లుగా ప్రమోషన్ ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనంతరం మండల తాహిశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు అక్రమంగా సస్పెన్షన్ కు గురైన లాం గ్రామం అంగన్వాడీ వర్కర్ టి. సామ్రాజ్యం సస్పెన్షన్ కాలానికి జీతం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకురాలు శ్రీదేవి, రమాదేవి,మేరీ ఉన్ని,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆగష్టు 24న సేవా సంస్థల ఆత్మీయ సమ్మేళనం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జనచైతన్య వేదిక,మానవత సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు గుంటూరులోని గోరంట్ల గల కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా గుంటూరు నగరంలోని సేవా సంస్థల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పావులూరి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్మెల్ సేవా సదన్ ప్రహరీ గోడను సేవా సంస్థల ఆత్మీయ సమ్మేళనాన్ని నరసరావుపేట లోక్ సభ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి ఫౌండేషన్ చైర్మన్ డా౹౹ బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ప్రారంభిస్తారని ముఖ్య అతిథులుగా బూర్ల రామాంజనేయులు ఐఏఎస్ రిటైర్డ్, ప్రత్తిపాడు శాసనసభ్యులు, కోవెలమూడి రవీంద్ర మేయర్, గుంటూరు నగర పాలక సంస్థ, కె.ఎస్ లక్ష్మణరావు మాజీ శాసనమండలి సభ్యులు, పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్, శర్వాణి ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ పాల్గొంటారని తెలిపారు. కార్మెల్ సేవా సదన్ వ్యవస్థాపకులు జాక్ క్లామాకస్(గోతాల స్వామి) నేతృత్వంలో గత మూడు దశాబ్దాలుగా పొన్నూరు నగరంలో మానసిక వైకల్యం కలిగిన 350 మంది మహిళలు గుంటూరు నగరంలోని గోరంట్లలో మానసిక వైకల్యం కలిగిన 75 మంది పురుషులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలను కల్పిస్తూ అద్వితీయమైన సేవా కార్యక్రమాలను మానవత దృక్పథంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గోరంట్ల వద్ద 50 సెంట్ల విస్తీర్ణంలో ఉన్న కార్మెల్ సేవా సదన్ చుట్టూ ప్రహరీ గోడను శర్వాణి రెడీమిక్స్ మేనేజింగ్ డైరెక్టర్ పెద్దిరెడ్డి గోపాల్ రెడ్డి ప్రధాన దాతగా నిర్మించినారని తెలిపారు. ఈ సందర్భంగా జరిగే సేవా సంస్థల ఆత్మీయ సమ్మేళనంలో గుంటూరు నగరంలో బహుముఖ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న 15 సేవ సంస్థల ప్రతినిధులను ఘనంగా సత్కరించి, వారి సేవలను గుర్తు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు

## ఈనెల 30న విముక్తి దినోత్సవ కార్యక్రమం

వినుకొండ మేజర్ న్యూస్: రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్. మాధవ ఆధ్వర్యంలో ఈ నెల 30 న విజయవాడ వెన్యూ ఫంక్షన్ హాల్ నందు పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు శశి కుమార్ సూచీ సంచారజాతుల సాంస్కృతి వారదులు విముక్తి– దినోత్సవం కార్యక్రమం జరుగుతుందని కార్యక్రమానికి వినుకొండ నియోజకవర్గం లోని సంచార జాతుల వారిని సమాజంలో శక్తిగా సంస్కృతి సంస్కృతే జీవితంగా బిజెపి పార్టీ కృషి చేస్తుందని బిజెపి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా. సుబ్బారావు, తెలిపారు చరిత్ర మరచిన ఆధునిక సమాజానికి గతాన్ని గుర్తుచేస్తూ భవిష్యత్ నిర్మిస్తూ భారతీయ మూలాలను గుర్తు చేస్తున్న సమూహం సంచార సమాజం వారి యొక్క త్యాగాలు స్మరిస్తూ జరుగుతున్న సభ స్ఫూర్తి కార్యక్రమం ఘనంగా జరుగుతుందన్నారు కార్యక్రమంలో బిజెపి జిల్లా సెక్రటరీ జాన్ బాబు బిజెపి సీనియర్ నాయకులు గొల్ల మస్తాన్రావు పెనుగొండ గాంధీ బండి వెంకటేశ్వర్లు శివాజీ వెంకయ్య సీనియర్ లాయర్ అప్పారావు కర్రే అనిల్ అప్పరాజా పత్తి మణికంఠ నాయుడు ఎస్సీ నాయకులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# సచివాలయ ఉద్యోగులు విధులకు డుమ్మా



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :**

మండలంలోని గారపాడులోని సచివాలయ ఉద్యోగులు విధులకు డుమ్మా కొట్టారు. గురువారం ఎంపీడీవో సోమయాజులు, ఈవోపీఆర్డి శరత్ సచివాలయాలను తనిఖీ చేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్, డిజిటల్ అసిస్టెంట్ మాత్రమే ఉన్నారు. మిగిలిన వారు ఎవరు విధుల్లో లేరు. మండల అధికారుల నుండి సెలవు కూడా తీసుకోలేదని వారు తెలిపారు. వారు ఉన్న సిబ్బందిని అడుగగా సొంత పనుల పై వెళ్లారని తెలిపారు. రోజువారి మూమెంట్ రిజిస్టర్లో కూడా ఎటువంటి నమోదు చేయలేదు. డ్యూటీకి హాజరైనట్లు సంతకం చేసే రిజిస్టర్ కూడా అందుబాటులో లేదన్నారు. వారి పై చర్యలు తీసుకుంటామన్నారు. హుస్సే నగరం సచివాలయంలో సిబ్బంది ఉన్నారు గాని. వారు కేటాయించిన పనులు చేయటం లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చిన ఆదేశాలు సకాలంలో పూర్తి చేయాలని కోరారు.

# హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్ట్




**తెనాలి, మేజర్ న్యూస్ :**

మండల పరిధిలోని గుడివాడ గ్రామం తిరుపతమ్మ తల్లి గుడి వద్ద కొలకలూరు గ్రామానికి చెందిన వున్నం విజయబాబు అలియాస్ చిన్న జాన్ పై దాడి చేసిన ఘటనలో నిందితులను తెనాలి రూరల్ పోలీసులు అరెస్ట్ చేశారు. గత శుక్రవారం విజయబాబును బీరు బాటిల్ పగలగొట్టి చంపాలని ఉద్దేశంతో గొంతులో పొడిచిన దాడిచేసిన హత్యాయత్నం కేసులో కొలకలూరు గ్రామానికి చెందిన సుద్ధపల్లి రవీంద్ర,గుడివాడ గ్రామానికి చెందిన చెన్నుబోయిన వెంగళరావు లను అరెస్టు చేశారు. గుడివాడలోని లక్ష్మీ తిరుపతమ్మ గుడి వద్ద గల నేర స్థలానికి తీసుకుని వెళ్లి, నేరస్థలంలోని ఆధారాలను సేకరించి, తెనాలి కోర్టులో మేజిస్ట్రేట్ గారి ముందు హాజరు పరచగా 14 రోజులు రిమాండ్ విధించినట్లు రూరల్ ఎస్ ఐ ఆనంద్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి పినపాటి అనిల్, సుద్ధపల్లి రాజేంద్ర, సుద్ధపల్లి దీపక్, సుద్ధపల్లి కృష్ణలను విచారించి త్వరలో వీరిని కూడా అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని ఆయన తెలిపారు.

# తెనాలిలో అంగన్వాడీల నిరసన

**తెనాలి, మేజర్ న్యూస్ :**

తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు)తెనాలిలోని సీడీపీఓ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం. నిర్వహించారు. పెండింగ్ లో ఉన్న తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జీవో అమలు చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. తమకు ప్రభుత్వ పథకాలు వర్తింప చేయాలని సీడీపీవోకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో సీఐటీయు నాయకులు, అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



# మిడ్ డే మీల్స్‌ను పరిశీలించినఅధికారులు




**పెదనందిపాడు, మేజర్ న్యూస్ :**
ప్రభుత్వం సూచించిన విధంగా విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఏం ఈ వో కెనడీ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాటశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో పాటు భోజనం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం పథకం పాఠశాలలో సంతృప్తికరంగా ఉందని, విద్యార్థిని, విద్యార్థులు అందరూ కూడా మధ్యాహ్న భోజనం తీసుకోవటం సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏం ఈ వో జాకబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నజీర్ అహ్మద్ గారు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులపై, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనమా.. ?

## – ఏపీ గ్రామ వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్





**నేటిదినపత్రిక సూర్య, పల్నాడు/గుంటూరు ప్రతినిధి :** రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ పై పూర్తిస్థాయి పర్యవేక్షణ కోసం మూడు అంచెల వ్యవస్థను (మండలం/జిల్లా/రాష్ట్ర ) రాష్ట్ర ప్రభుత్వం తీసుకొని రాబోతుందని అందులో భాగంగా గ్రామ వార్డు సచివాలయాలను పర్యవేక్షించే మండల, జిల్లాస్థాయి కార్యాలయాల్లో పనిచేయడానికి 1785 మంది సిబ్బందిని డిప్యూటేషన్/ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నియమించడానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదించడం అనాలోచిత చర్య అని ప్రభుత్వ ఉద్యోగులపై, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పెత్తనమా.. ? అని ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్ ప్రశ్నించారు. గత ఆరు సంవత్సరాల నుంచి గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు పదోన్నతులు ఇవ్వాలనే కనీస ఆలోచన లేకుండా ప్రభుత్వం వ్యవహరిస్తుందని, సచివాలయ వ్యవస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కారించకపోగా కొత్త సమస్యలను సృష్టిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులైన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను పర్యవేక్షించడానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ఎలా నియమిస్తారని అధికార పార్టీని అడిగారు. అర్హులైన గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకే పదోన్నతులు కల్పించి మండల స్థాయి, జిల్లా స్థాయి సచివాలయ ప్రధాన కార్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలని వెల్లడించారు. కొత్తగా 1785 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది ని నియమించడం అనే నిర్ణయం ప్రభుత్వానికి అదనపు ఆర్థిక భారమని, అర్హులైన సచివాలయ సిబ్బందికే పదోన్నతులు కల్పించి ఆ ఖాళీలను భర్తీ చేస్తే సచివాలయ ఉద్యోగులకు మేలు జరుగుతుందని కూటమి ప్రభుత్వానికి చెప్పారు. అలాగే ఆరెళ్ల నుంచి వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న వార్డు ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శుల నుంచి ఎడ్యుకేషన్ అనే విభాగాన్ని తొలగించి ఇతర ఉద్యోగులకు కేటాయించాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని, ఈ నిర్ణయం వార్డ్ ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ కార్యదర్శుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని అబ్దుల్ రజాక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# నవులూరులో సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** పేదల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వం కర్తవ్యమని, పేదల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి రూపంలో నారా చంద్రబాబు నాయుడు భరోసా కల్పిస్తున్నారని గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు అన్నారు. మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి నవులూరులో ముగ్గరికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామ పార్టీ నాయకులు గురువారం అందజేశారు. గరికపాటి పర్షితశ్రీ కు రూ. 31,934, హరి లలిత ప్రత్యూషకు రూ. 68,283, మేకల పల్లవికి రూ. 23,000 విలువ గల చెక్కులను అందజేసారు. ఈసందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు రుద్రు కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదలకు కార్పొరేట్ వైద్యం సకాలంలో అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఆరోగ్య భరోసా కల్పించడంలో చంద్రబాబు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకుసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, గుంటూరు పార్లమెంట్ టీడీపీ యస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు,రుద్రు శ్రీనుబాబు,చిలకలపూడి శేషగిరి,బత్తుల నాగరాజు, కొల్లి వెంకటరావు, కొత్త శ్రీనివాసరావు,మర్రి ఏసుబాబు, షేక్ నజీర్,కట్టెపోగు ముత్తయ్య,వేమూరి శ్రావణ్, మట్టకొయ్య అశోక్,తోట శ్రీనివాస్,తోట సాంబ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి
# మండపాలు పెట్టుకునేవారు పోలీసులు అనుమతి తప్పనిసరి



**గుంటూరు నగర ప్రతినిధి:** గణేష్ మండపాలు పెట్టుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసు అధికారుల అనుమతి పొందదాలని ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ తెలిపారు. ఈస్ట్ డివిజన్ పరిధిలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక మండపాలకు అక్రమ విద్యుత్ వినియోగించరాదన్నారు.
.మైకు పర్మిషన్ తో పాటు మండపాల వద్ద ఫైర్ ప్రొటెక్షన్ సామాను (నీళ్లు ఇసుక వంటివి) ఉంచవలెను.
.రోడ్లపై మండపాలు కట్టేవారు వాహనదారులకు మరియు అంబులెన్స్ వెళ్ళుటకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఉండునట్లుగా మండపం ఏర్పాటు చేసుకోవాలన్నారు
.ప్రైవేటు స్థలములో మండపం ఏర్పాటు చేయువారు స్థలయజమాని అనుమతి ఉండాలని స్పష్టం చేశారు.
.మండపాల వద్ద మైక్రో సౌండ్ పరిమితికి మించి పెట్టరాదు.
.హాస్పిటల్స్ స్కూల్ ల వద్ద ఎక్కువ సౌండ్స్ పెట్టి రోగులకు మరియు విద్యార్థులకు ఇబ్బంది కలిగించరాదని పేర్కొన్నారు.రాత్రి 10:30 గంటలకు మైకులు ఆపివేయాలన్నారు.
.ఉత్సవాలు భక్తి వాతావరణంలో జరుపుకోవాలి.
. నిర్దేశించిన మార్గంలో మాత్రమే ఊరేగింపు చేసుకోవలెను.
. మద్యం సేవించి మండపాల వద్దకు రాకూడదు.
. ఊరేగింపు సమయంలో బాణసంచా కాల్చే వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,
. ఊరేగింపు రాత్రి 10 గంటల వరకు ముగించాలని వివారించారు.
. ఊరేగింపు సమయంలో రౌడీ షీటర్స్ ని మరియు చెడు నడకగల ఇతర వ్యక్తులని అనుమతించరాదన్నారు.
. రాత్రి సమయంలో మండపాలలో తప్పనిసరిగా కమిటీ వారు కాప లాగా ఇద్దరు వ్యక్తులు పడుకోవాలని స్పష్టం చేశారు. సమావేశంలో డీఎస్పీ అజీజ్ తో పాటు కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి, సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజ సేవ అభినందనీయం

## – టీడీపీ నేత సతీష్ బాబు జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :**
సమాజ సేవకు తెలుగుదేశం పార్టీ కేడర్ ముందుకు రావడం సంతోషంగా ఉందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. టీడీపీ నేత గాలి సతీష్ బాబు జన్మదినోత్సవం సందర్భంగా గురువారం నగరంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ సమాజ సేవకు ముందుంటారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు విజనరీతో పీ ఫోర్ కార్యక్రమం ద్వారా సమాజ సేవకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం వైద్య శిబిరంలో సుమారు 200 మందికి వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిశీలికులు గంజం రాఘవేంద్ర, యువ నాయకులు మన్నెం నాగమల్లేశ్వరరావు, జాగర్లమూడి శ్రీనివాసరావు, కార్పొరేటర్స్ మీరావాలి, యాల్లావుల అశోక్, డివిజన్ అధ్యక్షులు రియాజ్, జమీర్, కిరణ్, సత్యనారాయణ, రియాసత్, గొల్ల ప్రభాకర్, కోటా పిచ్చిరెడ్డి, మల్లెంపుడి శ్రీనివాస్, చల్లా ఆంజనేయ ప్రసాద్, వంగర ఏడుకొండలు, గోల్డ్ రఫీ, బత్తిని శంకర్, ఆస్గర్, బాజీ, ఆరిఫ్, బ్రహ్మం, ఆదినారాయణ, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వెస్ట్ సబ్ డివిజన్ సందర్శించిన ఐజీ





**గుంటూరు జిల్లా క్రైం, మేజర్ న్యూస్ :**
గుంటూరు పశ్చిమ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం లో గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ట త్రిపాఠీ గురువారం వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ రికార్డులు – కేసు డైరీలు, క్రైమ్ రిజిస్టర్, పెండింగ్ కేసుల ఫైళ్ళు పరిశీలించారు. పరిపాలన – సిబ్బంది హాజరు రిజిస్టర్, విధి నియామక పట్టికలు, డ్యూటీ రోస్టర్లు గురించి ఆరా తీశారు. తనిఖీల అనంతరం ఐజీ పోలీస్ అధికారులతో మాట్లాడుతూ... ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, నేర నిరోధక చర్యలను మరింత బలోపేతం చేయాలి. పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తులను త్వరితగతిన పూర్తి చేసి, నిందితులకు వేగంగా న్యాయస్థానాల్లో శిక్షలు అమలయ్యే విధంగా కృషి చేయాలి. శాంతి భద్రతల పరిరక్షణలో మెలకువగా, సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. ప్రతి ఫిర్యాదును సమయానుకూలంగా, న్యాయబద్ధంగా పరిష్కరించాలి. పోలీస్ స్టేషన్లలో శుభ్రత, ఫిర్యాదుల దారుల సమస్యల పరిష్కారంలో పారదర్శకత, పోలీస్ సిబ్బందిలో క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అదే విధంగా పోలీస్ సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారించి, వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్, వెస్ట్ డిస్పీ అరవింద్, పట్టాభిపురం, అరండల్ పేట, నగరంపాలెం పోలీస్ స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు, కార్యాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ .. పేదల సంజీవని

- అనారోగ్యానికి ఏ ఒక్కరూ భయపడొద్దు
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్
- రూ. 3 లక్షలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదల సంజీవని అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం గుంటూరు శాసనసభ్యుల వారి కార్యాలయంలో అరమంద అభిషేక్ అనే వ్యక్తికి రూ. 3 లక్షలు విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే నసీర్ చేతుల మీదుగా అందజేశారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అనారోగ్యానికి గురికావడంతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి చికిత్స తీసుకున్నారు. వైద్యానికి సంబంధించి అప్పులు కావడంతో తమను ఆదుకోవాలని ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించారు. వారి ఆర్థిక పరిస్థితులు పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్ వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేయించారు. అనంతరం అరమంద అభిషేక్ కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును స్థానిక ఎమ్మెల్యే వారి కార్యాలయంలో లబ్ధిదారులకు నసీర్ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ. 4. 82 కోట్ల విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశామని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రజలకు తాము ఎల్లప్పుడూ అండగా నిలబడతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిశీలికులు గంజం రాఘవేంద్ర, డివిజన్ అధ్యక్షులు బట్ట రాజా, అల్లం బాజీ, కొలగాని సుబ్బారావు, వంగర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.



# చవితి పందిళ్లకు అనుమతులు తప్పనిసరి

**– రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్**



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
వినాయక చవితి సందర్భంగా రూరల్ స్టేషన్ పరిధిలోని పందిళ్లు, మండపాలు ఏర్పాటుచేసే నిర్వాహకులు తప్పనిసరిగా సంబంధిత శాఖల అనుమతులు తీసుకోవాలని రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. గ్రామాల్లో గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు మండపాల వద్ద నిబంధనలు పాటించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రి సమయంలో మండపాల వద్ద నిర్వాహకులు బస చేయడంతో పాటు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే పూజల కోసం మైకులు వినియోగించాలని సూచించారు. నిమజ్జన సమయంలో అనుమతి ఉన్న మార్గంలోనే నిమజ్జన యాత్రలు జరుపుకోవాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వాహకులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. నిర్వాహకులు పోలీసుల సూచనలను ఖచ్చితంగా పాటించాలని, ఎవరైనా నిబంధనలను అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నూతన చైర్మన్‌గా పోకా సుబ్బారావు స్వీకారం



**వినుకొండ మేజర్ న్యూస్ :**
వినుకొండలి మండలం శ్రీ మదమంచిపాటి వీరాంజనేయ స్వామి వారి దేవస్థాన నూతన చైర్మన్ గా లి"పోకా సుబ్బారావు మరియు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి లిప్రభుత్వ చీఫ్ విప్,ఎమ్మెల్యే జి.వి. ఆంజనేయులు మరియు GDCC బ్యాంకు చైర్మన్ శ్రీ మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు.. వాటితో పాటు ఆలయ అధికారులు, జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్ గారు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా బత్తుల



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :**
అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది బత్తుల ఆదినారాయణను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గత 36 సంవత్సరాలుగా సివిల్, మరియు క్రిమినల్ కేసులు చేయడంలో దిట్టగా మంచి పేరు తెచ్చుకున్న న్యాయవాది బత్తుల, సమాజసేవ చేయడం ,ప్రభుత్వ ఆస్తులు కాపాడే స్పృహ ఉన్న వ్యక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. తనకు వచ్చిన ఈ అవకాశం ప్రభుత్వం తరుపున తన వాదనలు వినిపిస్తాను అని అన్నారు. నా నియామకానికి కృషి చేసిన నాయకులకు, అధికారులకు, న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# అంగన్వాడీ వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



**తెనాలి, మేజర్ న్యూస్ :**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన అంగన్వాడీల జీతాలు మెనూ ఛార్జీలు పెంపుదల చేయలేదని ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన జీవోలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు ఎం భావనారాయణ డిమాండ్ చేశారు. ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ( సిఐటియు) ఆధ్వర్యంలో కొల్లిపర తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తాసిల్దార్ జి సిద్ధార్థ కు వినతి పత్రం అందజేశారు. యాప్‌ల భారం తగ్గించాలని టిఏడిఏలు బిల్లులు జీవోలు అమలు చేయాలని సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని కోరారు సామాజిక పెన్షన్లు పంపిణీ అదనవ బాధ్యతను తొలగించాలని సిఐటియు డివిజన్ నాయకులు ములకా శివ సాంబిరెడ్డి తెలిపారు. అంగన్వాడీలకు వితంతు పెన్షన్ ఎస్సీ, ఎస్టీలకు ఉచిత కరెంటు తల్లికి వందనం వంటి ఏ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం సీతమ్మ జే శ్రీలక్ష్మి కే లలిత కే స్వర్ణలయ షేక్ సునీల వై పున్నమ్మ కె నాగలక్ష్మి ఎం వసంత కుమారి తదితరులు పాల్గొన్నారు.

# మహిళ దారుణ హత్య.. ఒంటిపై బంగారం చోరీ



**వినుకొండ మేజర్ న్యూస్ :**
మహిళ వంటిపై బంగారం కోసం దోపిడి దొంగలు దారుణానికి ఒడిగట్టారు. వినుకొండ పట్టణం కళ్యాణపురి కాలనీలో కిరాణా షాప్ నిర్వాహకురాలు ఆలపాటి పుష్ప (38) దారుణ హత్యకు గురయ్యారు. ఒంటపై బంగారం కోసం దొంగలు కాపు కాసి గురువారం ఉదయం 10:00 గంటల సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి పుష్పాన్ని హత్యచేసి ఒంటిపై బంగారాన్ని అపహరించుకు వెళ్లినట్లు స్థానికులు తెలిపారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# వినుకొండ మండల మరియు పట్టణ ప్రజలకు వినుకొండ పోలీస్ వారి చూచన



**వినుకొండ మేజర్ న్యూస్ :**
వినుకొండ మండల మరియు పట్టణ ప్రజలకు వినుకొండ పోలీస్ వారి చూచన. 27.08.2025వ తేది వినాయక చవితి పర్వదినం సందర్భంగా పట్టణం మరియు మండల ప్రజలు వారి గ్రామాలలో మరియు పట్టణం నందు వారు వినాయక విగ్రహములు ఏర్పాటు చేసుకొనే సమయంలో ముందస్తు పోలీస్ వారి అనుమతులు తీసుకోవాలి. మండపంఏర్పాటు చేసే ప్రదేశం ప్రజలకు రవాణాకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవలెను. గణేశ్ మండపాలను ఇరుకైన వీధుల్లో ఏర్పాటు చేయరాదు. ప్రజలు పండగను సంతోషకరం అయిన శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి అని, వినుకొండ సిఐయు. శోభన్ బాబు తెలియచేయదమైనది

# మార్చురీ వద్ద గుర్తు తెలియని మృతదేహం



**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**
కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు గురువారం ఒక ప్రకటనలో సీఐ వీరయ్య తెలిపారు. ఊరు పేరు తెలియని షుమారు (40) వయస్సు కలిగిన మగ వ్యక్తి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి రోడ్డుపై పడి ఉండటం గమనించిన స్థానికులు 104కి సమాచారం తెలియజేయడంతో అంబులెన్స్ వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించిన మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చరీలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసినవారు కొత్తపేట పోలీసులు సంప్రదించవలసిందిగా సీఐ తెలిపారు. సమాచారం తెలిసినవారు కొత్తపేట పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ను సంప్రదించ వలసిందిగా సెల్ నెంబర్ 8688831320 కి తెలిపారు.

# అమరావతి పై విషం చిమ్ముతున్న వైకాపా




**పెదకాకాని మేజర్ న్యూస్ :** ప్రజా రాజధాని అమరావతి పై ఇప్పటికీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ద్వేషం పోలేదని అదే నైజం ప్రదర్శిస్తూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పొన్నూరు నియోజకవర్గంలో పలు మండలాలు ముంపుకు గురైతే దానికి కూడా రాజధాని నిర్మాణమే కారణమని దుష్ప్రచారం చేస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని నంబూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాకిరెడ్డి జయరామిరెడ్డి పేర్కొన్నారు గురువారం మండల కేంద్రమైన పెదకాకానిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 12వ తేదీ కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ప్రవాహానికి పెదకాకాని మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న పంట పొలాలు నంబూరు గ్రామం ముంపుకు గురయ్యాయని 13వ తేదీ బుధవారం స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఆదేశాల మేరకు ప్రొక్లైనర్లు తెప్పించి నంబూరు గ్రామంలో నీరు హాలో ప్రవహించే మార్గాలను సరిచేసి గ్రామంలోని నీటిని బయటకు పంపించడానికి ప్రయత్నాలు జరిగాయని అందులో భాగంగా ఎమ్మెల్యే ఆదేశాలతో ఆర్డిఓ తాసిల్దార్ ఎంపీడీవో పలువురు అధికారులు నంబూరు గ్రామాన్ని సందర్శించి ప్రజలకు ఎలాంటి నష్టం కలగకుండా వరదనీటిని బయటకు పంపించగలిగారని తెలిపారు నంబూరు గ్రామం ముంపు గురవటానికి ప్రధాన కారణం గత ప్రభుత్వంలో పనిచేసిన మాజీ ఎమ్మెల్యే అనుచరులు నంబూరు గ్రామం ఆనుకొని వెంచర్ వేయడంతో ఆ వెంచర్ కి వెళ్లడానికి రహదారిని నిర్మించే క్రమంలో నీరు ప్రవహించకుండా చిన్నచిన్న తూములు ఏర్పాటు చేయడంతో వరదనీరు వెనక్కి తన్ని గ్రామం ముంపుకు గురైందని తెలిపారు దీనికి వైకాపా నాయకులు రాజధాని పక్కనే ఉన్న కొండవీటి వాగు పెదకాకాని వైపు తిప్పారని అందుకే పెదకాకాని మండలం ముంపు గురైందని అబూత కల్పన ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు 2019 నుంచి 2024 వరకు వైకాపా ప్రభుత్వంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నరలోనే చేశామని పేర్కొన్నారు 2025లో గుంటూరు ఛానల్ మరమ్మత్తులు చేసి కరకట్టలు పటిష్ట పరిచామని దానివల్ల గత సంవత్సరం రైతులు పంటలు పండించుకోగలిగారని తెలిపారు భారీ వర్షాల కారణంగా వరద ఒక్కసారి తెలిపారు ముంపుకు గురైన నంబూరు గ్రామాన్ని పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఇరిగేషన్ అధికారులకు వెంటనే అరకట్టలను మరమ్మత్తులు చేయాలని హై లెవెల్ ఛానల్ లో పూడికలు తీయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు వ్యవసాయ శాఖ యూనివర్సిటీ నుంచి శాస్త్రవేత్తలను పిలిపించి ముంపుకు గురైన పొలాలలో పంటల సాగుకు పలు సూచనలు సలహాలు ఇప్పించడం జరిగిందని తెలిపారు కొప్పురావూరు గ్రామ ఉపసర్పంచ్ పూర్ణ మాట్లాడుతూ 50 ఏళ్ల నుంచి రాజకీయ రంగంలో మచ్చ లేకుండా ఎదిగిన ధూళిపాళ్ల కుటుంబం పై ఆరోపణలు చేయటం సరైంది కాదని పేర్కొన్నారు పెదకాకాని మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ తన ఉనికిని కాపాడుకోవడానికి అంబటి మురళీకృష్ణ నరేంద్ర కుమార్ పై ఆరోపణలు చేస్తున్నారని ధూళిపాల చరిత్ర ఏంటో అంబటి చరిత్ర ఏంటో ప్రజలందరికీ తెలుసునని ఇకనైనా అర్థంలేని విమర్శలు చేయకుండా ఉండాలని హితువు పలికారు వెనిగండ్ల గ్రామ ఉపసర్పంచ్ తిరుమల రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎన్ని విమర్శలు చేసినా నరేంద్ర కుమార్ ఏంటో ప్రజలకు తెలుసని పేర్కొన్నారు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన చరిత్ర వైకాపాదని అది తెలుసుకొని ఆ పార్టీ నాయకులు మాట్లాడాలని పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీలో జరిగిన అభివృద్ధిపై వైకాపా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని పేర్కొన్నారు కార్యక్రమంలో పెద్దకాకాని గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుక్కల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు

# మొక్కజొన్నలో కలుపు నివారణకు అసితా కా కలుపు ముందు

**– మార్కెట్లోకి కొత్త ఉత్పత్తి. రాక**
**– మొక్కజొన్నలు ప్రధాన సమస్యలు అధిగమించే అవకాశం**

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గోద్రెజ్ ఆగ్రోవెట్, ఐఎస్‌కే జపాన్‌తో కలిసి మొక్కజొన్న రైతుల కోసం కొత్త ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకొచ్చింది. 'అశితాకా' అనే కొత్త కలుపు నివారణ మందును ఆవిష్కరించారు. దీని ద్వారా మొక్కజొన్న సాగులో ఎదురయ్యే ప్రధాన సవాలును అధిగమించడానికి ఒక వినూత్న పరిష్కారాన్ని అందించింది. పంట తొలి దశలో కలుపు మొక్కల వల్ల దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించే లక్ష్యంతో గడ్డి, వెడల్పాటి ఆకులు గల కలుపును అణచివేసేలా ఈ మందును రూపొందించామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మొక్కజొన్న పంటకు దిగుబడినిచ్చే కీలక దశలైన పూత, గింజ దశల్లో మొక్క ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యం. 'అశితాకా' కలుపును సమర్థవంతంగా నియంత్రించడం ద్వారా నేలలోని తేమ, పోషకాలను పూర్తిగా మొక్కకు అందేలా చేస్తుందని వారు వెల్లడించారు. ప్రస్తుతానికి తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో అందుబాటులోకి వచ్చిన ఈ ఉత్పత్తి, త్వరలో దేశంలోని ఇతర మొక్కజొన్న సాగు ప్రాంతాలకు కూడా విస్తరించనుంది. ఈ ఆవిష్కరణ దేశంలో పెరుగుతున్న మొక్కజొన్న డిమాండ్‌ను తీర్చడంలో సహాయపడటమే కాకుండా, రైతుల ఆదాయాన్ని పెంచడంలో కూడా కీలక పాత్ర పోషిస్తుందని గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆశిస్తోంది.



# జోనల్ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పథకాలు పొందిన రేవేంద్రపాడు జడ్పీహెచ్ఎస్ బాలికలు

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** నేషనల్ స్పోర్ట్స్ డే ను పురస్కరించుకుని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నిర్వహించిన జోనల్ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఆటల పోటీలలో మండలం లోని రేవేంద్రపాడు. పాఠశాల బాలికలు వివిధ విభాగాలలో పథకాలు.సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటకృష్ణారావు తెలిపారు. 69 కేజీల. విభాగంలో వి.రితిక బ్రాం.జీ మెడల్, 58 కేజీల. విభాగంలో టి. దివ్య లక్ష్మి, బ్రాంజీ మెడల్, 77 కేజీల విభాగంలో ఎస్.కె. జాస్మిన్ బ్రాంజీ మెడల్, 86 కేజీల. విభాగంలో ఎస్. ఆశాజ్యోతి, గోల్డ్ మెడల్, 86 కేజీల విభాగంలో ఎస్కే హర్షిత సిల్వర్ మెడల్ సాధించినట్లు హెచ్. ఎం కృష్ణారావు తెలిపారు. తిరుపతిలో జరగబోవు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు 86 కేజీల విభాగంలో పథకాలు పొందిన ఎస్. ఆశాజ్యోతి, ఎస్కె.హర్షితలు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం. బి.వి.కృష్ణారావు తెలిపారు. పాఠశాలకు చెందిన వి. రితిక ,టి. దివ్య లక్ష్మి, ఎస్కె జాస్మిన్ , యస్.ఆశాజ్యోతి ,ఎస్ కే హర్షితలు జోనల్ స్థాయి వెయిట్ లిఫ్టింగ్ ఆటల పోటీలలో పథకాలు సాధించిన ందుకు పాఠశాల ఉపాధ్యాయులు కె . అంతోనీ రాజు , ఎస్.శివరామ ప్రసాద్, బి. శ్రీనివాసరావు, పి డి. కె రాంబాబు, కోచ్ పీడీ కే శి. . రీషలను ఉపాధ్యాయులు విద్యార్థిని ,విద్యార్థులు తదితరులు అభినందించారు..




జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు.
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి


# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలంటూ రెవిన్యూ కార్యాలయం వద్ద మానవహారం

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం దుగ్గిరాల రెవెన్యూ కార్యాలయం వద్ద గురువారం మానవహారం నిర్వహించి నిరసన తెలియజేశారు . నిరసన. లో సిఐటియు మండల ఉపాధ్యక్షులు. జెట్టి బాలరాజు, పి. జయ, విజయలక్ష్మి,అంగన్వాడి వర్కర్స్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలు 42 రోజులు సమ్మె చేసిన తరుణంలో జీతాలు మరియు మెనూచార్జీలు పెంచాలని పని భారం,తగ్గించి సంక్షేమ పథకాలు అమలు చేయాలని ,అదనపు పని భారం వల్ల సమస్యలతో సతమత అవుతున్నారని ,ఈ సమస్యల పరిష్కారానికి నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటినప్పటికీ అంగన్వాడీల జీతాలు ,మెనూ చార్జీల పెంపుదల చేయలేదన్నారు. అంగన్వాడీల పిల్లలకు. సంక్షేమ పథకాల అమలు కావడం లేదని అన్నారు. పని భారం అధికమవడం వల్ల అంగన్వాడీలు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని. పెరిగిన పని ,భారాన్ని తగ్గించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు సంక్షేమ పథకాల అమలు చేసి, రేషన్ కార్డులు పెన్షన్లు ,కరెంట్ బిల్లులుతగ్గించాలని కోరారు ఈ



కార్యక్రమంలో వెంకటేశ్వరమ్మ,నాగమణి,సునీత, మీనా, రాజకుమారి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నేడు పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలు

**– చినకాకానిలో మెగా రక్తదాన శిబిరం**
**– యర్రబాలెం అమ్మ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం**
**– రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కంకణాల శంకర్**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలు ఈనెల 22వ తేదీన ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర చిరంజీవి యువత ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ప్రకటన విడుదల చేశారు. పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి చినకాకాని లిటిల్ విలేజ్ లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తలసేమియా బాధిత చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు, ఆప్కో మాజీ చైర్మన్ గంజి చిరంజీవి, లిటిల్ విలేజ్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెగంటి వెంకటేశ్వరరావు, అమ్మిశెట్టి వాసు, మండలి రాజేష్ తదితరుల చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రక్తం ఇవ్వదలచిన దాతలు సెల్:90321




13388లలో సంప్రదించాలని కోరారు. అదేరోజు మధ్యాహ్నం 12 గంటలకు యర్రబాలెం అమ్మ ఆశ్రమంలో వృద్ధులకు పండ్లు, మిఠాయిల పంపిణీతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆయా కార్యక్రమాలకు మెగా అభిమానులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవ వేడుకలు జయప్రదం చేయాలని కంకణాల శంకర్ కోరారు.

# రోడ్లపై వ్యర్థాలు ఉంచవద్దు



**తెనాలి, మేజర్ న్యూస్ :**
రోడ్లపై వ్యర్థాలు ఉండకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని మున్సిపల్ కమీషనర్ లక్ష్మీపతిరావు ఆదేశించారు. పట్టణంలోని గంగానమ్మపేటలో ఆయన గురువారం పర్యటించారు. పారిశుధ్య నిర్వహణపై అధికారులు, సిబ్బందిని ప్రశ్నించారు. రోడ్లపై వ్యర్థాలు ఎప్పటికప్పుడు తొలగించాలని, మురుగు కాల్వల్లో పూడికలు సమగ్రమంగా తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ దావులూరి శ్రీనివాస్ ఉన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం

**గుంటూరు క్రైమ్ మేజర్ న్యూస్ :**
గుర్తు తెలియని తెలియని మృత దేహం కనుగొన్నట్లు కొత్తపేట పోలీసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. షుమారు 65 నుండి 70 సం వయస్సు కలిగిన మగ వ్యక్తి గుంటూరు నగరం కొత్తపేట ఉమెన్స్ కళాశాల షెల్టర్ వద్ద పడి ఉండటం గమనించిన స్థానికులు కొత్తపేట పోలీసులకు సమాచారం తెలియజేయడంతో మృత దేహాన్ని పరిశీలించిన పోలీసులు అప్పటికే మృతి చెంది ఉండటంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన వారు కొత్తపేట పోలీసులు సంప్రదించి మృతదేహాన్ని తీసుకు వెళ్ళవచ్చునని సిఐ తెలిపారు. కొత్తపేట పోలీస్ ఎస్ హెచ్ ఓ సెల్ నంబర్ 8688831320 కి తెలుపగలరు.



# నిధులు ఇచ్చి 15 నెలలు... పనులేవి?

**– నరకకూపంగా బీకే. పాలెంచినలింగాయపాలెం జడ్పీ రోడ్డు**
**– బాగుచేయాలంటున్న రెండు గ్రామాల ప్రజలు వినతి**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** సార్ మా రోడ్డు మరీ అద్వాణంగా ఉంది దయచేసి బాగు చేయండి అంటూ కాకుమాను మండలంలోని బీకే. పాలెం నుండి చినలింగాయపాలెం వం–కు గల ఐదు కిలోమీటర్ల జిల్లా పరిషత్ రోడ్డు అద్వాన పరిస్థితిని కలెక్టర్ గారి దృష్టికి 15 నెలల క్రితం తీసుకొని వెల్లినారు అప్పుడు ఈ రోడ్డు బాగుచేయుటకు స్పందించి 98 లక్షల రూపాయల నిధులు మంజూరు చెయ్యటం జరిగింది కాని 15 నెలల నుండి ఈరోజు వం–కు చిల్లిగవ్వ పని కూడా చెయ్యలేదు.

ఈ రోడ్డు పై ప్రస్తుతం ప్రయానించ్చాలంటే నరకాన్ని చూడాల్చి వస్తుంది. కాబట్టి జడ్పీ అధికారులు స్పందించి వెను వెంటనే చినలింగా యపాళెం బీకే. పాళెం రోడ్డు బాగు చెయ్యాలని రెండు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై యుటిఎఫ్ ముందుంటుంది

**– జిల్లా కార్యదర్శి వట్టెపు నాగేశ్వరరావు**
**– ముమ్మరంగా యుటిఎఫ్ సభ్యత్వ నమోదు**

**దాచేపల్లి మేజర్ న్యూస్ :**




ఉపాధ్యాయులకు ఏ సమస్య ఎదురైనా యుటిఎఫ్ ముందుండి పోరాటం చేస్తుందని యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యదర్శి వ–ట్టెపు నాగేశ్వరరావు తెలిపారు. గురువారం మండలంలోని యూటీఫ్ నాయకులు మండలం లోని పాఠశాలలు తిరిగి ఉపాధ్యాయులు సమస్యలు తెలుసుకుంటూ, ముమ్మరంగా సభ్యత్వం నమోదు కార్యక్రమం చేపించారు. వట్టేపు నాగేశ్వరావు మాట్లాడుతూ, ఉపాధ్యాయులు సమస్యలపై రాజీ లేని పోరాటం చేసే ఏకైక సంఘం యూటీఫ్ అని, ఉపాధ్యాయులందరూ యూటీఫ్ సంఘాన్ని బలపరిచి, సంఘం అభివృద్ధి కోసం మీ వంతు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి. రాజారావు,ప్రధాన కార్యదర్శి టి. ఆనంద్ కుమార్,గౌరవ అధ్యక్షులు నా గెండ్ల యేషయ్య, కోసాధికారి జీవి శ్రీనివాసరావు, సీనియర్ సభ్యులు కేవి శ్రీనివాసరావు, రాంబాబు,మస్తాన్ వలి, మోజేష్, కొండలు,వెంకట్రావు,సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు .